بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 15.9.2017 (TELUGU)**

# ముస్లిములలో నుండి అధికముగా, ఇతర మతాల నుండి కూడ ప్రజలు మనలో చేరుచున్నారు. ఈ అల్ప సంఖ్యాకులే ఇన్షాఅల్లాహ్ ఒక రోజు అధిక సంఖ్యాకులుగా మారెదరు, అల్లాహ్ తఆలా ఈ వాగ్దానము ప్రకారము మనము ప్రతి రోజు ఉదాహరణలను తిలకించుచున్నాము

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 8.9.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

నేడు పశ్చిమ ప్రెస్, మీడియా ఇట్లు ప్రశ్నించుచున్నది. ఇస్లాం శాంతియుత బోధనలను మీరు ప్రవేశపెట్టుతారు. కాని ముస్లిములలో అధికులు ఇలా మాట్లాడరు. వారు మిమ్ములను ముస్లిములని కూడ నమ్మరు. ఇతరల ముస్లిములతో పోల్చినచో అహ్మదీయుల సంఖ్య కూడ చాలా తక్కువే. ఇటువంటి పరిస్థితిలో మీరు ఆచరించుచున్నది ఇస్లాం అయినచో ఈ బోధనను ఆచరించాలని మీరు ముస్లిములను ఎలా ఒప్పించగలరు. ఇందుకు సదా మేమిట్లు సమాధానమిస్తాము. మేము ప్రవేశపెట్టే ఇస్లాం బోధనను పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ నుండి నిరూపించెదము. మా మాటలు నోటి మూటలు మాత్రమే కావు. అల్లాహ్ హక్కులు, మానవ హక్కులను చెల్లించుటయే ఇస్లామ్ బోధన అని మేము ఎల్లప్పుడు రుజువు చేస్తాము. ఇతర ముస్లిములతో ఈ బోధనను ఎలా ఒప్పించగలమను ప్రశ్నకు మా సమాధానమిట్లున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి మేరకు ముస్లిములు సన్మార్గము కోల్పోయిన కాలములో మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అవతరింతురు. ముస్లిములను చక్కదిద్దుతారు, మిగతా ప్రజలకు కూడ ఇస్లాం నిజమైన సందేశమును అందించవలసి యుండెను. కనుక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తి అయినది. ఈ పరిస్థితులు ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను పంపెను. వారవతరించి ఇస్లాం, పవిత్ర ఖుర్‌ఆన్ స్వచ్ఛమైన బోధన భావము మాకు తెలిపిరి. ఇస్లాం ప్రతి ఆదేశమునకు ఉద్దేశమును వివరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించిన మనము ఇందుకనుగుణముగా ఇస్లాం బోధన ముస్లిములకు, ముస్లిమేతరులకు కూడ తెలుపుచున్నాము. ప్రచారమును మా విధిగా భావించి మేము చేయుచున్నాము, భవిష్యత్తులో కూడ చేయుదుము. ఇన్షాఅల్లాహ్

దైవ సంస్థలు రోజులలో మాత్రమే అభివృద్ధి చెందక, క్రమేణ అంచలంచెలుగా ఎదుగును. ఇతర ముస్లిములను ఈ బోధనపై ఎలా నడిపింతురని మీరంటున్నారు. వారికి మేమిట్లు సమాధానమిత్తుము. అహ్మదియ్యా జమాఅత్ నేడు కోట్లలో వ్యాపించినది. ముస్లిములలోని ఇతర వర్గముల నుండి వచ్చినవారే ఇందులో ఎక్కువున్నారు. స్వచ్ఛమైన బోధన తెలిసినకొద్ది, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల గురించి తెలిసినకొద్ది, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములు, వారి భవిష్యవాణీలను అర్థము చేసుకున్న కొద్ది ముస్లిములలో నుండి అధికులు, ఇతర మతముల నుండి కూడ ప్రజలు మాలో ప్రవేశించుచున్నారు. ఈ అల్ప సంఖ్యాకులే ఒక రోజు అధిక సంఖ్యాకులుగా మారెదరు. ఇన్షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా వాగ్దానమైన దీని ఉదాహరణలు మనము ప్రతి రోజు తిలకించుచున్నాము. లక్షల సంఖ్యలో ప్రతి సంవత్సరం జమాఅత్‌లో చేరుచున్నవారిలో అధికులు ముస్లిములే. అయినను మా వద్ద వనరులు తక్కువున్నవి. ప్రచారకులు చాలా తక్కువున్నారు. కాని అల్లాహ్ తఆలా అద్భుత ఫలితములను వెల్లడించుచున్నాడు. అనేకులకు అల్లాహ్ తఆలా స్వయముగా మార్గము చూపుచున్నాడు. స్వప్నముల ద్వారాను చాలా మందికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, జమాఅత్ గురించి తెలిసినది, వారి సత్యము వారికి స్పష్టముగా తెలిసినది. తెలిసిన తరువాత కొందరు ఇస్తిఖారహ్ చేస్తారు. అనంతరం అల్లాహ్ తఆలా మార్గదర్శనము ప్రకారము జమాఅత్‌లో చేరుతారు. కొందరు సందేశము వింటారు. ఇప్పుడు ముబల్లిఘీన్, ముఅల్లిమీన్ లేదా దాయియానె ఇలల్లాహ్‌తో పాటు మా రేడియో, టెలివిజన్ చానల్ ద్వారా చేరుచున్నారు. ఈ సందేశము విన్న తరువాత అల్లాహ్ తఆలా నమ్మకము కలిగించును. జమాఅత్ వ్యతిరేకుల వ్యతిరేకత, వారి

అంతమును చూచి కొందరు అహ్మదియ్యత్‌లో చేరుతారు. కొందరికి అల్లాహ్ తఆలా సంకేతము చూపును. నేను నీకు గౌరవమిత్తను, పెంచుదునని అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అనెను. వారితో అల్లాహ్ ఇంకను ఇట్లనెను. *లా ముబద్దిల లికలిమాతిల్లాహ్* అనగా అల్లాహ్ నిర్ణయములను ఎవరు మార్చలేరు.

వారి (అ) జమాఅత్ పెరుగును, అభివృద్ధి చెందునని అనేక దైవవాణీలున్నవి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. నేను ప్రగతి ఇచ్చెదను. నీ ప్రియుల వర్గమును పెంచెదను. ఒంటరిగా ప్రారంభించిన ఆ జమాఅత్ నేడు ప్రపంచ మంతటా వ్యాపించినది. ప్రతి రోజు పెరుగుచున్నది. ప్రతి రోజు క్రొత్త క్రొత్త వ్యక్తులు చేరుచున్నారు. ఎలా అల్లాహ్ తఆలా మార్గములను సుగమమం చేయునో, ప్రజలకు ఎలా మార్గదర్శకము చేయునో తెలుపు కొన్ని సంఘటనలను ఇప్పుడు నేను తెలిపెదను. స్వప్నముల వలన అహ్మదీయులైన వారి పలు సంఘటనలు ఇట్లున్నవి.

మన సంస్థ ముబల్లిఘ్ ఖాజాన్ నుండి ఇట్లు తెలుపుచున్నారు. ప్రచారము వలన ఒక మిత్రునితో పరచియం ఏర్పడెను. వారితో ప్రశ్నోత్తరాలు జరుగుచుండెను. కొంత కాలము తరువాత వారు బైఅత్ చేసిరి. తాను బైఅత్ చేసిన విషయమును తెలుపుచు వారిట్లనిరి. అల్లాహ్ తఆలా నాకు స్వప్నములో ఇట్లు చూపెను. నేను సీరియా ప్రాంతములో యున్నాను. రెండు వర్గములు పరస్పరం జగడమాడుచుండగా మూడవ వర్గము వచ్చి ఆ రెండిటికి ఇట్లు నచ్చచెప్పుచుండెను. మీరు ఒకరినొకరు హతమార్చుకొని, దౌర్జన్యమునకు పాల్పడుచున్నారు. ఈ యుద్ధమును విడిచిపెట్టండి. పరస్పరం సంధి కుదుర్చుకోండి. ఆ మాడవ వర్గము చెప్పినందుకు ఈ రెండు వర్గములు యుద్ధమును వీడి, ఒకరు మరొకరిని ఆలింగనము చేసుకోసాగిరి. ఈ రష్యన్ వ్యక్తి ఇట్లు తెలిపిరి. ఈ రెండిటి మధ్య సంధి కుదిర్చిన ఈ మూడవ వర్గము ఎవరని నేను ప్రజలను ప్రశ్నించితిని. వీరు అహ్మదియ్య సంస్థ సభ్యులని నాకు తెలిపిరి. మరో స్వప్నము గురించి వారిట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా నాకిట్లు చూపెను. వర్షము కురిసేటట్లు వాతావరణము యుండెను. చల్లని గాలి వీచుచుండెను. అహ్మదియ్యతే నిజమైన విశ్వాసమని నాకు తెలుపబడెను. ఈ స్వప్నముల తరువాత నేను బైఅత్ చేసితినని వారు తెలిపిరి.

ఫ్రాన్స్ నుండి ఒక మహిళ తాను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన సంఘటనను తెలుపుచు ఇట్లు వ్రాసిరి. నా వంశములో అందరికి అహ్మదియ్యత్ సందేశము అందెను. కనుక ఈ విషయము గురించి అనగా ఫలానా వ్యక్తికి అల్లాహ్ తఆలా స్వప్నము ద్వారా మార్గదర్శనము చేసెను. ఫలితముగా అతడు జమాఅత్‌లో చేరెనని తరచుగా మా కుటంబములో సంభాషించుకొనేవారము. ఈ విషయములను నేను వినేదానిని, కాని నేను స్వయముగా ఎన్నడు ఏమియును మాట్లాడలేదు. అహ్మదియ్యత్ సన్మార్గమా లేక దుర్మార్గమా నాకు కూడ తెలుపమని ఒక రోజు నేను కూడ దుఆ చేసితిని. తరువాతి మూడు రోజులలో అల్లాహ్ తఆలా నాకు వరుసగా మూడు స్వప్నములను చూపెను. మొదటి స్వప్నములో ఇట్లు చూచితిని. అంతిమ దినము సంభవించినట్లున్నది. నలు వైపులలో గందరగోళ పరిస్థితి గలదు. కాని అహ్మదీయులైన నా సోదరుడు, సోదరీమణులు ప్రశాంతంగా యుండడమే కాక చాలా సంతోషముగా యున్నారు. పరిస్థితులు చాలా ప్రమాదకరంగా యున్నవని నేను అరుచుచున్నాను. కాను వారు ఆందోళన చెందక మేము అహ్మదియ్య జమాఅత్ సభకు వెళ్లాలని అంటున్నారు. స్వప్నములో భయ స్థితిలోనే నేను వారిని హత్తుకున్నాను. మరో స్వప్నములో ఇట్లు చూచితిని. అహ్మదీ అయిన నా సోదరి నాతో ఇట్లనెను. ఏకైక మార్గము నమాజే, కనుక నమాజ్ చదువుము. మూడవ రాత్రి నేనిట్లు స్వప్నము చూచితిని. నేను నా సోదరులు, సోదరీమణులతో కలిసి కూర్చున్నాను. అల్లాహ్ తఆలా నా చేతిలో ఏమో వ్రాసినట్లు నేను భావించితిని. ఈ స్వప్నముల తరువాత ఈ జమాఅత్ సత్యము గురించే నాకు స్వప్నములు వచ్చినవని నాకు స్పష్టత లభించినందున నేను బైఅత్ చేసితిని. ఇప్పుడు కుటుంబము మొత్తం అహ్మదియ్యత్‌లో చేరెను.

ఆయురికోస్ట్‌లోని ఒక గ్రామము షీపూలో సేవలందించు అనుగ్రహము పొందుచున్న అబ్దుల్ అజీజ్ తరావుడే గారిట్లు తెలిపిరి. ఒక పెద్ద వయస్కులు వామారా తరావుడే గారు స్వప్నములో ఇట్లు చూచితిరి. వారి గ్రామానికి అరబ్బులు వచ్చిరి. స్వప్నములోనే వీరు నిజమైన అరబ్బులు కారని కొందరనడం మొదలు పెట్టిరి. మీరు అల్లాహ్ తఆలాను పొందదలచినచో వీరి ద్వారనే అల్లాహ్‌ను పొందగలరని స్వప్నములో నాకు వినబడెను. కొన్ని రోజుల తరువాత అహ్మదీ ప్రచారకులు మా గ్రామానికి వచ్చిరి. వీరు ముస్లిములు కారు, వీరి దరి చేరరాదని మౌల్వీలు తీర్మాణించిరని కొందరంటున్నారు. ఈ సన్నివేశము చూచి వారికి తన స్వప్నము గుర్తుకు వచ్చెను. కనుక కొన్ని రోజుల తరువాతనే బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. ఆయూరికోస్ట్ వార్షిక సభలో కూడ ఎంతో ఉత్సాహముతో పాల్గొనిరి.

కాంగో, బ్రాజీల్ నుండి బషీర్ సాకిల గారిట్లు తెలిపిరి. నాకు మొదటి సారి 2014లో ఇక్కడి స్థానిక వార్షిక సభలో పాల్గొను అవకాశము లభించెను. హజ్రత్ ఈసా (అ) పరమపదించిరి, వారు ఆకాశమున లేరని నాకిక్కడే

తెలిసినది. ముస్లిములు వర్గములో చీలిపోదురు, ఇస్లాం నామము మాత్రమే మిగులును, అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరింతురు, వారి జమాఅత్ మాత్రమే సన్మార్గమున నడుచునని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు కూడ నాకిక్కడే తెలిసినది. కనుక అహ్మదియ్య జమాఅత్ లిటరేచర్, పుస్తకములను చదవడం ప్రారంభించితిని. తద్వారా అహ్మదియ్య సంస్థ సత్యమును తెలుసుకొను అవకాశము నాకు లభించినది. ఆ మధ్యలోనే ఒక రోజు నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక వ్యక్తి అందమైన తెల్లటి, గులాబి రంగు దుస్తులు నాకిచ్చెను. నేనెంతో ఉన్నత శ్రేణి బస్సులో ప్రయాణించుచున్నట్లు రమజాన్‌లో ఒక రోజు స్వప్నములో చూచితిని. బస్సు ప్రయాణ సాధనమైనందున నేను అనుసరించుచున్న మార్గము ఉత్తమమని నాకు నమ్మకము కలిగెను. కనుక ఈ స్వప్నము తరువాత నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించితిని.

ఖర్ఘిస్తాన్ జమాఅత్ నుండి క్రొత్త అహ్మదీయులైన రామీల్ గారు తాను అహ్మదియ్యత్‌ను ఎలా స్వీకరించారో తెలుపుచు ఇట్లనిరి. నేనొక ముస్లిం కుటుంబములో జన్మించితిని. అందుకు ఇస్లాం మతము నాకు క్రొత్తేమి కాకుండెను. కాని మతము ఉద్దేశముల గురించి నేనెన్నడు ఆలోచించలేదు. నేను పని చేసే చోట ఖర్ఘిస్తాన్ జమాఅత్ అధ్యక్షునితో పరిచయం ఏర్పడెను. వివిధ శీర్షికలపై మాట్లాడుకున్నాము. ధర్మము గురించి మాట్లాడినప్పుడు ఇస్లాం వాస్తవికత క్రమేణ నాకు తెలిసినది. నేటి ముస్లిములు నిజమైన ఇస్లాంను ఆచరించడం లేదని నాకు తెలిసినది. వారితో మాట్లాడుచుండగా నా ప్రశ్నలకు సమాధానములు లభించుచుండెను. నేను మొదటి సారి ఖుర్ఆన్ చదవడం మొదలు పెట్టితిని. ఒక రోజు బైఅత్ చేయుటకు నిర్ణయించుకొంటిని. అదే రోజు స్వప్నములో ఇట్లు చూచితిని. ఇక్కడొక సంకేతము యున్నదని ఒక చోటును చూపుచు మా తండ్రి గారి మిత్రుడనిరి. కాని ఈ సంకేతము గురించి ఎవరికి చెప్పకూడదు. ఎదుకనగా ఉగ్రవాదులు వచ్చి ఈ సంకేతమును నాశనం చేయుదురు. నేను వెళ్లి ఆ గుర్తును చూడగా అక్కడొక పెద్ద తోట యుండెను. ఆ తోటలో సీతాకోక చిలుకల వలె ప్రజలు ఎగురుచుండిరి. అల్లాహ్ తఆలా ఈ సంకేతమును మేమెలా దాచిపెట్టగలమని నేను ఆలోచించసాగితిని. ఇంతలోనే నేను పక్షి వలె ఎగరడం మొదలు పెట్టితిని. నేను ఎగురుచు నా తండ్రి మిత్రుని ఇంటికి చేరుకున్నాను. వారు చాయి త్రాగుచుండిరి. కాని నన్ను ఒక పక్షి అని భావించిరి. నేను వారితో మూడు సార్లు అల్లాహు అక్బర్ అంటాను. పక్షి ఎలా మాట్లాడగలదని వారు ఆశ్చర్య పోతారు. అనంతరం నేను ఆకాశము వైపు ఎగురుతాను. ఆకాశమునకు ఎగురుచు పక్షి నుండి దేవదూతగా మారుతాను. భూమి వైపు చూడగా అందరు చనిపోయి యుంటారు. అనంతరం ఎగురుచు నేను నా గృహమునకు వచ్చితిని. గృహములోకి ప్రవేశించగానే నేను మేల్కొంటిని. అల్లాహ్ తఆలా నాకు ఈ ఆధ్యాత్మిక శక్తి ప్రసాదించెనని భావించుచు బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినాను.

ఈజిప్టు నుండి అబ్దుల్ హాది గారిట్లనిరి. అహ్మదియ్యత్ గురించి తెలియక ముందు చాలా కాలము క్రితం నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక నిర్మానుష్యమైన దారిలో గమ్యము తెలియని వైపు వెళ్లుచున్నాను. ఇంతలోనే ఒక సత్పురుషుడు వచ్చి నన్ను ఆ దారి నుండి తప్పించి మరో దారిన పంపుతాడు. విచిత్రమేమనగా కొంచమైనా ప్రతిఘటించక ఆ సత్పురుషుడు నాకు చూపిన దారిలో సంతోషముతో నడుస్తాను. దీనికి కారణమేమనగా ఎంతో సానుభూతి వ్యవహారముతో దురంతము నుండి నన్ను రక్షించి మంచి, మహా గొప్ప దారిలో అతడు నన్ను నడిపించు చున్నాడనే భావన అప్పుడు కలుగుతుంది. కొద్ది సమయము తరువాత ఒక ఎత్తైన ప్రదేశమునకు చేరి నా పాత దారిని చూస్తాను. అక్కడ ఒక దుర్జనుడు ప్రజలతో బలవంతముగా పనులు చేయించుచున్నట్లు నాకు కనిపించెను. ఆ సత్పురుషుడు నన్ను ఆదుకొని ఆ దారి నుండి తప్పించనిచో నేను కూడ మిగతా ప్రజల వలె అదే హింసకు గురయ్యేవాడినని అప్పుడు నేనూహించితిని. ఆ సత్పురుషుడు బహుశా మూసా అలైహిస్సలాం కావచ్చునని స్వప్నములో నాకు ఆలోచన కలిగెను. చాలా కాలము తరువాత జమాఅత్‌తో నాకు పరిచయము ఏర్పడగా నేనున్న దారి వినాశనము, విధ్వంసము వైపు పోవుచుండెనని నాకు అర్థమైనది. ఆ దారి నుండి తప్పించి క్రొత్త దారిన నడిపించిన వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారై యుండిరి. క్రొత్త దారి అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లామ్ అయి యుండెను.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. కొన్ని ఉదాహరణలను నేను ప్రస్తావించితిని. ఒకరు రష్యాలోని పాత రాష్ట్రములకు చెందినవారు కాగా మరొకరు ఐరోపా దేశస్తుడు. మరొకరు పశ్చిమ ఆఫ్రీకా వాస్తవ్యుడు, ఇంకొకరు సెంట్రల్ ఆఫ్రీకాలోని వారు, మరొకరు ఆరబ్ దేశస్తుడు. వివిధ జాతీయులు, వభిన్న భాషలు మాట్లాడేవారైనను అందరికి ఒకే విధమైన సూచనలు అందుచున్నవి. ఎవరిలా చేయుచున్నారు ? నీ విశ్వసనీయ ప్రియుల వర్గమును పెంచుతానని చెప్పిన అల్లాహ్ మాత్రమే ఈ మార్గదర్శనము చేయుచున్నాడు.

మరాకిష్ నుండి మరో అహ్మదీ షకూర్ గారు తమ బైఅత్ సంఘటన ఇట్లు తెలిపిరి. అహ్మదియ్యత్

పరిచయమైన ఆరంభ రోజులలో నేను లిఖామ్ మఅల్ అరబ్ కార్యక్రమము చూచేవాడిని. నేను స్వప్నములో ఇట్లు చూచితిని. తెల్లటి పాకిస్తాని దుస్తులు వారు ధరించి హ(జత్ ఖలీఫతుల్ మసీహి(రాబె ఒక పర్వత శిఖరమునకు చేరు దారిలో నడుచుచుండిరి. హుజూర్‌ను అనుసరించుచు నేను కూడ పర్వత శిఖరమునకు చేరితిని. పర్వత శిఖరము వెనుక నుండి గాఢమైన వెలుగు కనిపించుచుండెను. అది ఆకాశములో వ్యాపించుచుండెను. ఉదయించుచున్న వెలుగు వలె కనిపించుచుండెను. నేను కొంచెం భయపడినందున తిన్నగా నడుచుచుంటిని. నా వెనుక నడువుము, భయడపకని హ(జత్ ఖలీఫతుల్ మసీహి(రాబె అన్నారు. భయము, ప్రమాదములను ఎదుర్కొని ఆ స్వప్నము ప్రకారము లిఖామ్ మఅల్ అరబ్ కార్యక్రమమును తిలకించుచు హుజూర్ అడుగజాడలలో నడుచుచుంటిని. తుదకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము పొందినాను.

దైవమార్గములో ఖైదీగా యున్న మరో మిత్రులు డా॥ ఈజాజ్ కరీమ్ గారు అల్‌జీరియా నుండి ఇట్లు వ్రాసిరి. మసకబారిన ఇస్లామీయ బోధన, పవిత్ర ఖుర్‌ఆన్ తప్పుడు వివరములతో నేను నిరాశకు గురైతిని. ఉలమాల వివరణలు విని ఇది దేవుని శాసనమేనా అని భావించేవాడిని. ఒక ఉర్దన్ అహ్మదీచే అహ్మదియ్యత్, అహ్మదియ్య సంస్థ వ్యవస్థాపకుల రచన గురించి తెలిసెను. నవాఫిల్ చదివి సన్మార్గము చూపవలెనని అల్లాహ్‌తో దుఆ చేసిన తరువాత హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములు చదివితిని. చదివిన కొద్ది అనుమానములు దూరమైనవి. ఆ రచనల శక్తితో శరీరము వణికిపోసాగెను. ఇది మానవ రచన కాదు, దైవవాణి అని నమ్మకము కలిగెను. కాని బైఅత్ చేయు నిర్ణయము తీసుకునే ముందు ఇస్థిఖారహ్ చేసితిని. అప్పుడు నేను స్వప్నములో ఇట్లు చూచితిని. నేను నా మిత్రులతో కలిసి రాత్రి పూట పట్టణము దాటుచుంటిని. ఒక కాంతి మమ్ములను అనుసరించుచుండెను. ఇంతలోనే ఫోన్ మోగెను. అందులో హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫోన్ నంబరు వచ్చుచుండెను. మనసులో ఇట్లు ఆలోచన కలిగెను. నేను తిరిగి వారికి ఫోన్ చేస్తాను వారు నా ఫోన్‌కు సమాధానము ఇవ్వనిచో వారు సత్యులు. ఎందుకో ప్రవక్తలు ఫోన్‌కు సమాధానమివ్వరని నాకు స్వప్నములోనే ఆలోచన కలిగెను. నేను ఫోన్ చేయగా చాలా సమయము వరకు గంట మోగినా వారు ఫోన్ లేపలేదు. అనంతరం వారు నా ముందు ప్రత్యక్షమైరి. మహ్దీ సమస్య అనుమానాస్పదము చేయకూడదని నేను పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను చదవడం, అవూజుబిల్లాహ్ చదవడం మొదలు పెట్టితిని. తరువాత భయముతో నేను మేల్కొంటిని. ఈ స్వప్నము నిజమైనదని నాకు నమ్మకము కలిగినందున నేను బైఅత్ చేసితిని.

అహ్మదియ్యత్‌ను స్వీకరించిన ఇంకొందరి విశ్వాసభరిత సంఘటనలను హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. అల్లాహ్ తఆలా స్వయముగా ప్రజలను ఇస్లాం నిజమైన బోధన వైపు తీసుకొచ్చుచున్నాడు. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారనే నిజమైన ఇస్లాం ప్రపంచమును జయించును. ఇన్ షా అల్లాహ్. ఈ శుభముతో భాగము పొందుటకు శాశ్వతముగా ప్రచారకులుగా మారుటకు శ్రద్ధ వహించునట్లు అల్లాహ్ తఆలా ప్రతి ఒక్కరిని అనుగ్రహించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. ఒకటి కీ॥ శే॥ గౌ॥ మౌల్వీ మన్జూర్ అహ్మద్ ఘనోకె దర్వేష్ గారి సతీమణి గౌ॥ ఖుర్షీద్ రుఖయ్య గారిది. రెండవది డా॥ సలాహుద్దీన్ న్యూజర్సీ అమెరికా గారిది. వీరు గౌ॥ మౌల్వీ ఇమాముద్దీన్ ఇండోనేషియా ముబల్లిఘ్ గారి కుమారులు. 10 సెప్టెంబర్ 2017 తేదీన గుండె దాడితో మృతిచెందిరి. ***ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.***

★★★

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................